# ప్రజలకు ఇచ్చిన మాటను కట్టుబడి పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం

❖ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**దశ,తుంగతుర్తి:** ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డిప్రజలకుఇచ్చిన మాట కట్టుబడి పని చేస్తున్నారని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వర్యులురేవంత్ రెడ్డి గతంలో తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను విడుదల చేశారని అన్నారు . ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర చరిత్రలో మునుపన్నడు లేనివిధంగా చాలా ఘనంగా గర్వంగా దేశ విదేశాల నుంచి భక్తులు వచ్చి సమ్మక్క సారలమ్మ ల దర్శనం చేసుకున్నారు. వనదేవతల పేరు మీద కాంగ్రెస్ ప్రభుత్వం గుడులు నిర్మాణం చేశారని అన్నారు. రైతులకు ఇచ్చి మాట ప్రకారం రైతులు పండించిన పంటకు కింటకు బోనస్ 500 రూపాయలు. రైతుల ఖాతాల్లోకి డబ్బులు విడుదల చేసిన ప్రభుత్వంకాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరంతరం ఎన్నికల ప్రక్రియలో భాగంగా రైతు భరోసా కొంత జాప్యం జరిగినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా రైతు భరోసాను కొద్ది రోజుల్లోనే విడుదల చేస్తారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం . ఉచిత200 యూనిట్ల కరెంటు. 500 రూపాయలకే గ్యాస్. రైతు భరోసా. రైతు బోనస్. మహిళలకు వడ్డీ లేని బ్యాంకు రుణాలు రాష్ట్రంలో ఉన్న మహిళా ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు. ఇందిరా మహిళా శక్తి భవనాలు. ఇదే కాకుండా 200 కోట్లతోటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్. ఇందిరమ్మ ఇండ్ల అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్ బాగోతం తిరుమలగిరిలో దళితులను అడిగితే ఆయన గొప్ప చరిత్ర తెలుస్తుందనీ ,బిఆర్ఎస్ నాయకులు ప్రమాణస్వీకారోత్సవాలు కోసం ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు. కాంగ్రెస్ వాళ్ళం ఏమైనా అన్నామా. మేము ఈరోజు ప్రమాణ స్వీకారానికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే జీర్ణించుకోలేని మీరు అవాకులు చివాకులు పేలడం తగదనీ ఇవాళ కాంగ్రెస్ పార్టీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఫ్లెక్సీలు చింపేస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు గడచిన రెండు సంవత్సరాల కాలంలోనే సుమారుగా 3364 కోట్ల రూపాయల తోటి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, తుంగతుర్తి నుండి వెంపటి మీద పోయే రోడ్డు పనులు శ్రీకారం చుట్టారని, తిమ్మాపురం నుండి నూతనకల్ వరకు 32 లక్షల తోటిపోస్తున్న రోడ్డు పనులు చేశారని, తిరుమలగిరి ప్రాంతంలో తొండ దగ్గర యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభోత్సవం చేసింది వాస్తవం కాదా. తుంగతుర్తి కేంద్రంగా వారానికి రెండు రోజులు మూడు రోజులు క్యాంప్ ఆఫీస్ నుండి తుంగతుర్తి అభివృద్ధిని చేద్దాం అని చెప్పి .సంత సేవాలాల్ భవన నిర్మాణం కోసం గిరిజనులకు మాట ఇచ్చింది వాస్తవం కాదాఅని, మా ప్రభుత్వ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎక్కడ కూడా భూకబ్జాలు గాని. మర్డర్లు గాని. మానభంగాలు గాని జరగలేదు. ఇది గుర్తుపెట్టుకోవాలనీ టిఆర్ఎస్ నాయకులకుతస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి ఎక్స్ రోడ్డు తండ సర్పంచ్ గుగులోతోజ్యోతి రాము , కేశవపురం సర్పంచ్ మిరియాల శ్రీను , వీరబోయిన గంగరాజు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ. కొండ పరశురాం మండల నాయకులు. గుగులోత్ సంతోష్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎక్స్ రోడ్ తండా ,గ్రామ NSUI వర్కింగ్ ప్రెసిడెంట్ అందే పరశురాం పాల్గొన్నారు.

---




## మల్కాజ్గిరి నగరపాలక సంస్థలో ప్రజావాణి కార్యక్రమం

**దశ, మేడ్చల్ మల్కాజ్గిరి:** మల్కాజ్గిరి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి నగరపాలక సంస్థ కమిషనర్ టి. వినయ్ క్రిష్ణారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ప్రజావాణిలో పలువురు పౌరులు తమ సమస్యలను నేరుగా కమిషనర్‌ను కలిసి వినతిపత్రాల రూపంలో సమర్పించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్, సంబంధిత విభాగాధిపతులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 ఫిర్యాదులు అందగా, వాటిలో ఇంజనీరింగ్ విభాగానికి 11, టౌన్ ప్లానింగ్ విభాగానికి 15, రెవెన్యూ విభాగానికి 3 ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా ఫైనాన్స్, పారిశుధ్య, అర్బన్ బయోడైవర్సిటీ, విజిలెన్స్ విభాగాలకు చెరో ఒక్క ఫిర్యాదు అందినట్లు అధికారులు తెలిపారు. పౌరుల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి వేగంగా పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

---

## దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం



❖ సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ

❖ హెడ్ ఆఫీస్ లో దుదిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర మాజీ శాసన సభ స్పీకర్ దివంగత దుదిళ్ళ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ అన్నారు. సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఆవరణలో మాజీ శాసన సభ స్పీకర్ దుదిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి వివిధ శాఖల అధికారులు ఉద్యోగుల సిబ్బంది పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ ఎల్.వి సూర్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ దివంగత దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనంగా జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్పొరేట్ లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తంగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకున్నట్లుగా తెలిపారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అంచెలంచలుగా ఎదిగి మూడుసార్లు మంథని నియోజక వర్గం నుండి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా పని చేశారని చెప్పారు.ప్రజల మధ్య ఉంటూ వారి కష్టనష్టాలు తెలుసుకొని వారిని అభివృద్ధి పథంలో నడిపిన మహోన్నత వ్యక్తి అని నిబద్ధత గల నాయకుడిగా విలువలైన రాజకీయాలకు నిదర్శనంగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. సింగరేణి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయతో పాటు గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి)కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటాచారి, జిఎం(సిపిపి)ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

---

## శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

❖ జిల్లా కలెక్టర్ అంకిత్




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా సోమవారం ఐడీఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారని తెలిపారు. మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారని అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారని ప్రశంసించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత సమగ్రత నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



## వ్యవసాయ సామాజిక కార్యకర్తకు నంది పురస్కారం

**దశ నడిగూడెం :** నడిగూడెం మండల కేంద్రానికి చెందిన సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వ్యవసాయ సామాజిక కార్యకర్త,కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )కు సోమవారం హైదరాబాద్ బిర్లామందిర్ విజయభాస్కర్ అడిటోరియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ప్రముఖ సినీ నిర్మాత అంబికా కృష్ణ చేతుల మీదుగా నంది పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమం లో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ శిరీషా రెడ్డి, టి వి నటుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపయ్య మాట్లాడుతూ తాను గత నాలుగేళ్లుగా స్వచ్చందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రకు గుర్తింపు గా ఈ అరుదైన గౌరవం లభించిందన్నారు.

---

## ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన మండల విద్యాధికారి



**దశ నడిగూడెం :** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ఎంపీపీ ఎస్ రత్నవరం పాఠశాలలో ప్రీ ప్రైమరీ గదులను మరియు ఆట వస్తువులను ప్రారంభించిన మండల విద్యాధికారి వనం సత్యనారాయణ మరియు గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద పుల్లయ్య ఉపాధ్యాయురాలు మొలుగూరి కరుణ సిఆర్పి నందిగామ రామారావు ఇన్స్ట్రక్టర్ త్రివేణి ఆయా స్వాతి ఉపాధ్యాయులు బంధం వెంకటేశ్వర్లు, ఖాసిం, గ్రామస్తులు కాసాని శ్రీనివాస్ కలకొండ లక్ష్మీ వీరయ్య బండారు శోభారాణి మండవ నాగమణి అంగన్వాడీ టీచర్ కమలమ్మ మరియు మొలుగూరి ఉపేందర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---


## క్విజ్ పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేత



**దశ నడిగూడెం :** సర్ సివి రామన్ ఫలితం ధ్రువీకరణ దినోత్సవం ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సౌజన్యంతో రత్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శారద,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్రీమతి రజని, శ్రీమతి ప్రమీల, శ్రీమతి కృష్ణవేణి, శ్రీ నారాయణరావు ,నరేందర్,కరుణాకర్ పాల్గొన్నారు.

---

## పరిక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ కలెక్టర్ అంకిత్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం పరీక్షా కేంద్రం, తెలంగాణ సామాజిక సంక్షేమ నివాస పాఠశాల బాలుర విభాగంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పోలీసు బందోబస్తు సీసీ కెమెరాల పనితీరు అభ్యర్థుల హాజరు నమోదు విధానం ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ ప్రశ్నపత్రాల రవాణా భద్రపరచడం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాయేందుకు తగిన డెస్కులు సరైన లైటింగ్ ఫ్యాన్లు తాగునీటి సదుపాయం నిరంతర విద్యుత్ సరఫరా ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా క్రమశిక్షణతో నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## రామన్నగూడెం నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా గుగులోతు రవీందర్ నాయక్



**దశ,తుంగతుర్తి:** తుంగతుర్తి మండలం రామన్నగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు రవీందర్ నాయక్ నువ్వు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులు గాజుల శేఖర్, ప్రధాన కార్యదర్శి లాకావత్ సోములు నాయక్, కోశాధికారిగా గుగులోతు వీరు నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జిల్లా నాయకులు గుగులో దీప్లా నాయక్, సర్పంచ్ గుగులోతు రాజశేఖర్, ఉప సర్పంచ్ గాజుల వేణు గుగులోతు హత్తి రామ్, ఆంగోతు సేవ, గుగులోతు వీర్య జాటోద్ దేవా, , గుగులోతు బద్రు, గుగులోతు రామోజీ, గుగులోతు వీరు, భూక్య మోనా గుగులోతు హరి సింగ్. తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com